RNI-TELTEL/2017/72695

23 జూన్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :108

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



న్యూయార్క్ టైమ్స్ ప్రశంసలు

- ప్రతి నెలా మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రధాని ప్రసంగం
- దీంతో ట్విట్టర్ లో ఆయనకు పెరుగుతున్న ఫాలోవర్లు
- భారత ప్రధానిపై అమెరికా పత్రికలో ప్రత్యేక కథనం

## ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో మోదీ ఒకరు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని మోదీని ప్రపం చంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో ఒకరిగా న్యూయార్క్ టైమ్స్ పత్రిక పేర్కొంది. ఆ పత్రికలో ముజీబ్ మషాల్ ఇందుకు సంబంధించి ఓ ఆర్టికల్ రాశారు. ప్రధాని మోదీ ప్రజా దరణకు ఆ యన నిర్వహిస్తున్న

వివరాలు 2లో..



## కాంగ్రెస్ హామీ ఇస్తే తప్ప మేం ఈ భేటీకి రాలేం

- లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమే లక్ష్యంగా విపక్ష కూటమి భేటీ
- కేంద్రం ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కలిసి రావాలని కేజ్రీ పార్టీ అల్టిమేటం
- ఈ ఆర్డినెన్స్ పై గతంలోను వివిధ పార్టీలతో కేజ్రీవాల్ చర్చలు

వివరాలు 2లో..

# నాపై జరిగినంత దాడి ఎవరిపైనా జరిగి ఉండదు

## అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్

- తెలంగాణ ఉద్యమపథంలో ఎన్నిసార్లు రాజీనామా చేశామో లెక్కలేదు
- రాజీనామాలను అస్త్రాలుగా వాడి ఆనాడు తెలంగాణ ఉద్యమం నడిపాము
- తెలంగాణ అమర వీరుల స్మారకం- అమర జ్యోతిని ప్రారంభించిన అనంతరం కేసీఆర్ మాట్లాడారు.
- తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ ఉద్యమం నడిపాను.
- నా నిరాహార దీక్ష తర్వాత ఉద్యమం కొత్త మలుపు తిరిగి చివరకు తెలంగాణ ప్రకటన వచ్చింది"
- అన్ని వర్గాల ప్రజలకు సాయం అందిస్తూ ప్రభుత్వం పురోగమిస్తోంది.
- ఇదే స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుంది"



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అమరవీరుల్ని స్మరించుకునేందుకే ఈ అమరజ్యోతి అని.. గుండెల్లో నిలిచే విధంగా దీనిని నిర్మించుకున్నామని తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చాలా పెద్దదని.. ఉద్యమ ప్రస్థానం చిరస్థాయిగా ఉండాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం.. 'జై తెలంగాణ, తెలంగాణ అమరవీరులకు జోహార్లు' అంటూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఉద్యమాన్ని సజీవంగా ఉంచేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని.. అందులో భాగంగానే ఈ అమరజ్యోతి అని తెలిపారు. ఈ అమరజ్యోతి లో ఇంకా కొన్ని పనులు చేయాల్సి ఉందని.. మొత్తం అమరవీరుల ఫోటోలను ప్రదర్శిస్తామని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంలో చాలా ఘనంగా తెలంగాణ అమరులకు నివాళులర్పించాలనే ఉద్దేశంతో.. ఈ అమరజ్యోతి ప్రారంభాన్ని ఉత్సవాల చివరి దశలో పెట్టుకున్నామని తెలియజేశారు.రాష్ట్రాన్ని విలీనం చేసే చేసిన తొమ్మిది సంవత్సరాలకే ఇబ్బందులు మొదలయ్యాయని.. నాటి రోజుల్ని సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. మొట్టమొదట ఖమ్మం జిల్లా ఇల్లందులో ఓ ఉద్యమ పొలికేక వచ్చిందని.. అక్కడి నుంచి మొదలుకొని 1965, 1966, 1967 నాటికి యూనివర్సిటీలకు చేరుకోవడం జరిగిందని పేర్కొన్నారు. తమ అస్తిత్వాన్ని కోల్పోకుండా టీఎన్జీవోతో కొనసాగిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ ఈ ఉద్యమంలో ఆసాంతం ఉన్నారన్నారు. ఎన్నో రకాల కేసులు, వేధింపులు అనుభవించిన బాధలే ఇవాళ తెలంగాణ అని ఉద్ఘాటించారు. 1969లో జరిగిన ఉద్యమం కూడా ఎంతో కీలకమైనదని.. అప్పట్లో హింస జరిగిందని.. నాటి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు మన విద్యార్థి శ్రేణులు చాలా

వివరాలు 2లో..



140 కోట్ల మంది భారతీయులకు

## లభించిన గౌరవం ఇది

అమెరికా వైట్ హౌస్ లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం

- అమెరికాలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ
- వైట్ హౌస్ లోకి మోదీకి స్వయంగా స్వాగతం పలికిన బైడెన్ దంపతులు
- 19 తుపాకులతో మోదీకి గౌరవ వందనం
- మోదీ-బైడెన్ సంయుక్త మీడియా సమావేశం

వివరాలు 2లో..

## జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ రికార్డు.. నాలుగేళ్లలో 69 శాతం వృద్ధి




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ దేశంలో బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. తక్కు వ కాలంలోనే వస్తు, సేవల పన్ను విషయం లో చెప్పు కోదగ్గ వృద్ధిని సాధించింది. నాలుగేళ్లలో జిఎస్‌టి వసూళ్లలో

వివరాలు 2లో..



## అమర వీరుల పేర్లు లేకుండా.. స్థూపం ఏంటి?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అమర వీరుల పేర్లు లేకుండా.. స్థూపం ఏంటని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అమం`వీరుల స్థూపం మీద కనీసం అమరుల పేర్లు లేవన్న ఆయన.. అమరవీరుల చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు సీఎం కేసీఆర్ కుట్ర చేస్తున్నాడని ఆరోపణలు చేశారు. గురువారం మీడియాతో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్ర అంటే, కేసీఆర్ తన కుటుంబ సభ్యుల చరిత్ర అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఉద్యమంలో 1200 మంది చనిపోయారని అన్నారని, ఇప్పుడేమో ఆ 1200 మంది ఎక్కడా అని

వివరాలు 2లో..

## ఆసియాలోనే అతి పెద్ద ఇళ్ల సముదాయాన్నిప్రారంభించిన కేసీఆర్

- సంగారెడ్డి జిల్లా కొల్లూరులో 60 వేల మంది నివాసం ఉండేలా నిర్మాణం
- దాదాపు 15 వందల కోట్లు ఖర్చు చేసి 15,660 డబుల్ బెడ్రూం ఇళ్లు
- సముదాయానికి కేసీఆర్ నగర్ గా పేరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ ప్రభుత్వం సంగారెడ్డి జిల్లా కొల్లూరులో చేపట్టిన ఆసియాలోనే అతి పెద్దదైన డిగ్నిటీ హౌసింగ్ కాలనీని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. సుమారు 60 వేల

వివరాలు 2లో..

## బీజేపీ కీలక కార్యక్రమానికి ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దూరం

- ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన సందర్భంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమం
- అధిష్ఠానం వైఖరి పట్ల కొద్దికాలంగా ఆగ్రహంగా ఉన్న నేతలు
- ఈటలకు ప్రచార కమిటీ చైర్మన్ పదవి అంటూ ప్రచారం
- పార్టీలో ఆ పదవి ఉండదని మరికొందరి మాట



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి ఆ పార్టీ సీనియర్లు దూరంగా ఉన్నారు. కీలక నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొనలేదు. ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పార్టీ ఎంతో ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి వీరు హాజరుకాకపోవడంపై చర్చ సాగుతోంది. అధిష్ఠానం వైఖరి పట్ల వీరిద్దరు ఆగ్రహంతో ఉన్నారని,

వివరాలు 2లో..

## సంక్షేమం పేరుతో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం చేస్తోంది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కాదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రం ఒక్కటే అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎవరు ఎవరితో కలిసి పని చేశారో చరిత్ర చూడండి అని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీని ఓడించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కేసీఆర్ కు నిజాయితీ ఉంటే కాంగ్రెస్ నుంచి గెలిచిన భూపాలపల్లి ఎమ్మెల్యేతో రాజీనామా చేయించి.. బీఆర్ఎస్ నుంచి పోటీ చేయించాలని సవాల్ విసిరారు. బీజేపీ పేరు చెప్పి సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రయత్నం

వివరాలు 2లో..

## టైటానిక్ శిథిలాల పక్కనే... తప్పిపోయిన టైటాన్ జలాంతర్గామి గుర్తింపు!



- టైటాన్ జలాంతర్గామి కోసం వెతుకుతున్న ప్రాంతంలో శిథిలాల గుర్తింపు
- టైటాన్ ను వెతికేందుకు పంపిన రిమోట్ ఆపరేటెడ్ వెహికిల్
- శకలాలను గుర్తించినట్లు యూఎస్ కోస్ట్ గార్డ్ వెల్లడి

వివరాలు 2లో..

# నాపై జరిగినంత దాడి ఎవరిపైనా జరిగి ఉండదు

- మొదటి పేజీ తరువాయి

అద్భుతంగా ముందుకొచ్చి.. పోరాటం చేశారని కేసీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం కొంతమంది అమరుల కుటుంబాలు ఆదుకున్నామన్న ఆయన.. ఇంకా మిగిలిన వారిని కూడా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఎవరు వచ్చినా అమరుల జ్యోతి దగ్గరకు రావాల్సిందేనని.. అంత అద్భుతంగా దీనిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఇతర దేశాల నుండి వచ్చిన వారు కూడా.. అమరుల జ్యోతి చూసి వచ్చేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ఇంత త్వరగా తెలంగాణ ప్రగతి జరుగుతుందని అనుకోలేదన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం.. దేశం కంటే మనదే ఎక్కువన్నారు. పంజాబ్‌ని తలదన్నేలా పంట సాగు జరుగుతోందన్నారు. ఓ వైపు సెక్రటేరియట్.. ఎదురుగా అమరజ్యోతి ఉందన్న ఆయన.. ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం కూడా సిద్ధం అవుతోందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామని కేసీఆర్ చెప్పుకొచ్చారు.తెలంగాణ సచివాలయం సమీపంలో నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం (జూన్ 22న) సాయంత్రం ప్రారంభించారు. ముందుగా పోలీసులు అమరవీరులకు గన్ సెల్యూట్ నిర్వహించారు. ఆ తర్వాత అమరవీరులకు సీఎం కేసీఆర్, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. ఆ తర్వాత తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, అమర జ్యోతిని సీఎం ప్రారంభించారు. అనంతరం అమరవీరులపై ప్రదర్శించిన ప్రదర్శనను సీఎం కేసీఆర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు.

అమరుల స్మారక కేంద్రంలో విశాలమైన సభా మందిరం, ఉద్యమ ప్రస్థాన చిత్ర ప్రదర్శన కోసం థియేటర్, ఉద్యమ ప్రస్థానాన్ని వివరించే ఫోటో గ్యాలరీ, ఉద్యమ చరిత్రకు సంబంధించిన గ్రంథాలయం, పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మూడున్నర ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 150 అడుగుల ఎత్తులో అమరుల స్మారకం ఏర్పాటు చేశారు. రూ. 178 కోట్ల వ్యయంతో పూర్తిగా స్టెయిన్ లెస్ స్టీల్‌తో ప్రమిద, దీపం ఆకృతిలో స్మారకాన్ని నిర్మించారు. ప్రజ్వలన దీపం నమూనాను కళాకారుడు రమణారెడ్డి రూపొందించారు. మొదటి 2 బేస్‌మెంట్లలో 2.14 లక్షల చదరపు అడుగుల్లో పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రదర్శనల కోసం స్థలం కేటాయించారు. మొదటి అంతస్తులో అమరుల ఫోటో గ్యాలరీ, మినీ థియేటర్, రెండో అంతస్తులో 500 మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్, మూడో అంతస్తులో చుట్టూ అద్దాలతో అద్దాల పైకప్పు నిర్మించారు.

తెలంగాణ ఉద్యమపథంలో ఎన్నిసార్లు రాజీనామా చేశామో లెక్కలేదని సీఎం కేసీఆర్ చెప్పారు. రాజీనామాలను అస్త్రాలుగా వాడి ఆనాడు తెలంగాణ ఉద్యమం నడిపామన్నారు. తెలంగాణ అమర వీరుల స్మారకం- అమర జ్యోతిని ప్రారంభించిన అనంతరం కేసీఆర్ మాట్లాడారు. ఉద్యమం నడిపిన రోజులను గుర్తు చేసుకున్నారు. "ఉద్యమ సమయంలో నాపై జరిగినంత దాడి ప్రపంచంలో ఏ నేతపైనా జరిగి ఉండదు. పార్లమెంటులోనే పెప్పర్ స్ప్రే చల్లే స్థాయికి వెళ్లారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ ఉద్యమం నడిపాను. నా నిరాహార దీక్ష తర్వాత ఉద్యమం కొత్త మలుపు తిరిగి చివరకు తెలంగాణ ప్రకటన వచ్చింది" అని కేసీఆర్ తెలిపారు. "1966లో ఖమ్మం నుంచి తెలంగాణ ఉద్యమం మొదలైంది. ఆ తర్వాత అది యూనివర్సిటీలకు చేరింది. తెలంగాణ అనుభవించని బాధ లేదు. నాటి నుంచి నేటి వరకూ విద్యార్థులు ఎంతో గొప్పగా పని చేశారు. రాష్ట్ర ఉద్యమ చరిత్ర చాలా పెద్దది. అనేక మందిని మేము సంప్రదించి వ్యూహంతో బయలుదేరాం. ఉద్యమం సమయంలో

విద్యార్థుల బలిదానాలు కలిచివేసింది. కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని దీక్ష చేపట్టాను. కోమాలోకి వెళ్తే బతకవని నిమ్స్ డాక్టర్లు హెచ్చరించారు" అని వ్యాఖ్యానించారు. "రమణారెడ్డి కళాచాతుర్యంతో అమరజ్యోతిని రూపొందించారు. తెలంగాణ చరిత్ర కళ్లకు కట్టేలా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తాం. అన్ని వర్గాల ప్రజలకు సాయం అందిస్తూ ప్రభుత్వం పురోగమిస్తోంది. ఇదే స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుంది" అంటూ చెప్పారు సీఎం కేసీఆర్.

# అమర వీరుల పేర్లు లేకుండా.. స్థూపం ఏంటి?

- మొదటి పేజీ తరువాయి

అడుగుతున్నారని చెప్పారు. అమరవీరుల స్థూపం నిర్మాణంలో కూడా అవినీతి జరిగిందని ఆరోపించారు.

2018లో రూ.63 కోట్లకు టెండర్ వేయగా.. ఒకే కంపెనీ మూడు డమ్మీ టెండర్లు వేసిందని వ్యాఖ్యానించారు. కేసీ పుల్లయ్య.. కేటీఆర్‌తో చేరగానే కాస్త కేపీసీ కంపెనీ అయ్యిందన్నారు. ఆ కంపెనీ అడ్రస్ విజయవాడ అని, కేటీఆర్ సన్నిహిత మిత్రుడు తెలుకుంట్ల శ్రీధర్ సన్నిహితుడే టెండర్ దారుడని పేర్కొన్నారు. అనిల్ కుమార్ కానిశెట్టికి టెండర్ దక్కగానే రూ.80 కోట్లకు టెండర్ పెంచారని.. అదీ సరిపోనట్టు రూ.127 కోట్లకు పెంచారని అన్నారు. కేటీఆర్ జూబ్లీహిల్స్ అవసరాలు పెరగడంతో.. టెండర్‌ను మమల్లీ రూ.157 కోట్లకు పెంచారని, ఆ సంఖ్య కొన్ని రోజుల్లో రూ.179 కోట్లకు పెరిగిందని వ్యాఖ్యానించారు. బాటా చెప్పులకు ధర రూ.99.99 అన్నట్టు.. టెండర్ వ్యాల్యూని పెంచుకుంటూ పోయారన్నారు. బాటా చెప్పుతో కేటీఆర్‌ని కొట్టినా తప్పు లేదని ఘాటు వ్యాఖ్యలు సంధించారు. 63 కోట్ల నుంచి 180 కోట్లకు టెండర్‌ని పెంచారని.. టెండర్ వ్యాల్యూ ఎక్కడైనా 300 శాతం పెరుగుతుందా? అని ప్రశ్నించారు.

తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేస్తే.. ఆంధ్ర కాంట్రాక్టర్‌కి దాన్ని ఎలా కట్టబెడతారని రేవంత్ రెడ్డి నిలదీశారు. ఇది తెలంగాణ సమాజాన్ని ఎక్కిరించడం కాదా? అని అడిగారు. మట్టికి పోయినా మనోడు కావాలని చెప్పిన కేసీఆర్.. అమరుల స్థూపం మాత్రం ఆంధ్ర వాళ్లకు ఇచ్చాడన్నారు. కొడుకు ఇంటికి రావడం లేదని తాంత్రికుడు చెప్పాడని, ప్రగతి భవన్‌ను ఏడాదిలోనే కట్టాడని.. కానీ అమరవీరుల స్థూపం కట్టడానికి 9 ఏండ్లు పట్టిందని చెప్పారు. నీ కొడుకు కమిషన్ తింటుంటే.. నువ్వేం చేస్తున్నావ్ కేసీఆర్? అని రేవంత్ ప్రశ్నించారు. మొదట్లో స్టెయిన్‌లెస్ స్టీల్ 10%ఎఎ% అన్నారని, ఆ తర్వాత 8%ఎఎ% పెడతామన్నారని.. చివరికి 4%ఎఎ% మెటీరియల్ వాడారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆటోలకు సొట్టలు పడ్డట్టు.. అమరవీరుల స్థూపం మొత్తం సొట్టలే ఉందని.. ఇదేనా అమరవీరులకు ఇచ్చే గౌరవం అని రేవంత్ రెడ్డి అడిగారు.

ఇంద్రవెల్లి స్థూపం కూడా ఎంతో నాణ్యతతో ఉందని.. డైనమైట్లు పెట్టి పేల్చినా అది చెక్కు చెదరలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. అన్నింటిలోనూ నంబర్ వన్ అని చెప్పే కేసీఆర్.. అతుకుల బొంత చేశారని విమర్శించారు. వచ్చే డిసెంబర్ నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన.. తాము 1569 మంది అమరుల పేర్లను సువర్ణ అక్షరాలతో రాస్తామని.. అమరుల వివరాలు చూసిన తర్వాతే లోపలికి వెళ్లేలా షరతు పెడతామని అన్నారు. అమరుల కుటుంబాలకు సహపంక్తి భోజనం పెట్టి సన్మానం చేసి, సమరయోధులుగా గుర్తిస్తామన్నారు. అంబెద్కర్ విగ్రహం టెండర్ కూడా పుల్లయ్య కంపెనీకి ఇచ్చారని, దాని టెండర్ వ్యాల్యూ కూడా పెంచారని, సచివాలయ నిర్మాణంలోనూ అవినీతి జరిగిందని ఆరోపించారు. వీటిపై విజిలెన్స్ విచారణ జరిపి, అందరినీ జైలుకు పంపుతామని రేవంత్ తెలిపారు.

## జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ రికార్డు..

# నాలుగేళ్లలో 69 శాతం వృద్ధి

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రం 69 శాతం వృద్ధి రేటును సాధించడం ద్వారా ఇది స్పష్టమవుతోంది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)కి సమర్పించిన తాజా నివేదిక ప్రకారం, తెలంగాణ జిఎస్టి ఆదాయం 2018-19లో రూ. 28,786 కోట్ల నుండి 2022-23 నాటికి రూ. 41,889 కోట్లకు పెరిగింది. అంటే దాదాపు రూ. 13,103 కోట్ల వసూళ్లను పెంచుకుంది.

COVID-19 మహమ్మారి ప్రపంచం మొత్తం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, తెలంగాణ GST వసూళ్లలో ఆశాజనక ధోరణిని కొనసాగించగలిగింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం GSTని ప్రవేశపెట్టినప్పుడు తెలంగాణకు %+ూ% ఆదాయంలో రూ. 28,786 కోట్లు వచ్చాయి. తెలంగాణ బడ్జెట్ అంచనా రూ. 34 వేల 232 కోట్లుగా ఉండగా అందులో 84 శాతం సాధించింది. ప్రపంచమంతా మహమ్మారి ప్రతికూల ప్రభావంతో కొట్టుమిట్టాడుతుండగా, లాక్‌డౌన్ల సమయంలో కూడా తెలంగాణ తదుపరి సంవత్సరాల్లో వృద్ధి పథంలో కొనసాగింది. 2019-20లో అంచనా వసూళ్లు రూ.31,186 కోట్లు కాగా, బడ్జెట్ అంచనాల్లో 90 శాతం వాటాతో తెలంగాణ రూ.28,053 కోట్లు వసూలు చేయగలిగింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 32,671 కోట్ల అంచనా కాగా 80 శాతం అంచనాలను అందుకుంటూ రూ. 25,905 కోట్ల సేకరణ జరిగింది. 2021-22లో రాష్ట్రం రూ. 35,520 కోట్లు అంచనా వేయగా రూ.34,489 కోట్లు వసూలు చేసింది. 2022-23 లో అంచనా వసూళ్లు రూ. 42 వేల 189 కోట్లు కాగా అది 90 శాతం సాధిస్తూ రూ. 41, 889 కోట్లకు చేరింది. GST వసూళ్లలో తెలంగాణ స్థిరమైన వృద్ధికి సీఎం కేసీఆర్ సర్కార్ అమలు చేసిన బలమైన ఆర్థిక ప్రణాళిక, విధానాలే కారణమని చెప్పవచ్చు. గత తొమ్మిదేళ్లలో రాష్ట్రం గణనీయమైన మార్పులకు గురైంది. మెరుగైన ఆర్థిక పరిస్థితుల కారణంగా పౌరుల కొనుగోలు శక్తి పెరిగింది. తద్వారా వ్యాపార రంగం వృద్ధి చెందుతూ జిఎస్టి రాబడి పెరగడానికి దోహదపడిందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్ని సవాళ్లు ఎదుర్కున్నా తెలంగాణ తన కాళ్లపై బలంగా నిలబడి ఆర్థిక శక్తిగా ఎదిగింది. పటిష్టమైన ఆర్థిక వ్యూహంతో, ఆర్థిక వనరుల సమర్థవంతమైన వినియోగంతో రాష్ట్రం ఇతరులకు ఆదర్శంగా నిలిచింది. ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడంలో వాణిజ్య పన్నుల శాఖ కీలక పాత్ర పోషించింది. కొత్త సర్కిళ్ల స్థాపన, ప్రతి స్థాయిలో స్పష్టమైన లక్ష్యాలు, మాన్యువల్ నోటీసులు, ప్రొసీడింగ్‌ల రద్దుతో సహా వివిధ సంస్కరణలు పన్ను ఆదాయంలో గణనీయమైన వృద్ధికి దోహదపడ్డాయని అధికారులు తెలిపారు. తెలంగాణ అసాధారణ పనితీరు గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల దృష్టిని ఆకర్షించింది. వారు వాణిజ్య పన్నుల శాఖ అమలు చేసిన సంస్కరణలను అధ్యయనం చేయడానికి వచ్చారు. ఆర్థిక ప్రణాళిక, సంస్కరణలకు రాష్ట్రం చురుకైన విధానం స్థిరమైన వృద్ధికి మార్గం సుగమం చేసింది. ఇతర రాష్ట్రాలు అనుకరించటానికి తెలంగాణను ఒక నమూనాగా చూపించే స్థాయికి చేరుకుంది.

# సంక్షేమం పేరుతో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి విషయంలో కేంద్రంపై అసత్య ప్రచారం చేస్తోందన్నారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వం వాటా 49 శాతం..రాష్ట్ర ప్రభుత్వం వాటా 51శాతం అని చెప్పారు. సీఎం కేసీఆర్.. ప్రధాని మోడీతో పోల్చుకుంటున్నారని బండి సంజయ్ చెప్పారు. కర్నాటక ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ తగ్గిందంటూ తమ పార్టీని పలుచన చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఇంటింటికి కార్యక్రమం ద్వారా తాము 35 లక్షల కుటుంబాలను కలిశామన్నారు. ఏ కుటుంబాన్ని కలిసినా మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి గొప్పగా చెప్పారని వివరించారు. దేశంలో 12 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇచ్చిన ఘనత మోడీదే అన్నారు. 80 కోట్ల మందికి కేంద్రం ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తోందన్నారు. అన్నింటికీ మోడీ డబ్బులు ఇస్తే.. కేసీఆర్ ప్రభుత్వం మాత్రం సంక్షేమం పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం కోసం 1400 మంది పేదలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "కేసీఆర్ కారును ఫైనాన్స్ వాళ్లు లాక్కెళ్లారు. అలాంటి కేసీఆర్ కుటుంబం నేడు కోట్లు సంపాదించింది"అని వ్యాఖ్యానించారు బండి సంజయ్.

అంతకుముందు..

మహా సంపర్క్ అభియాన్ లో చెల్పూరు చౌరస్తా నుండి భూపాలపల్లి టౌన్ లోని అంగడి మైదానం వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ బండి సంజయ్, చందుపట్ల కీర్తిరెడ్డి పూలమాల వేసి, నివాళు లర్పించారు.

# 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవం ఇది

ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన కొనసాగుతోంది. తాజాగా, ఆయనకు అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ లో ఘనస్వాగతం లభించింది. మోదీని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతులు స్వయంగా స్వాగతించారు. 19 తుపాకులతో సాయుధ సైనికులు మోదీకి గౌరవ వందనం సమర్పించారు. మోదీ, బైడెన్ కాసేపట్లో ఇరు దేశాల సంబంధాలపై సంయుక్త ప్రకటన చేయనున్నారు. రక్షణ రంగం, నూతన సాంకేతికతలు, ఆరోగ్య రంగం, పర్యావరణం, వీసాలు, అత్యవసర సేవల రంగాలు తదితర అంశాల్లో పరస్పర సహకారంపై ఒప్పందాలను కూడా ఈ సమావేశంలో వెల్లడించనున్నారు. కాగా, మోదీ వైట్ హౌస్ లో అడుగుపెట్టిన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ... అమెరికా, భారత్ మధ్య బంధం 21వ శతాబ్దంలో కెల్లా అత్యంత అర్థవంతమైనదని అభివర్ణించారు. ఇరు దేశాల రాజ్యాంగాల్లోని మొదటి మూడు మాటలు 'వుయ్ ద పీపుల్' అనే ఉంటాయని, రెండు సార్వభౌమ దేశాలను కలిపి ఉంచే అంశం ఇదేనని పేర్కొన్నారు. కాగా, ద్వైపాక్షిక సమావేశం ముగిసిన అనంతరం మోదీ, బైడెన్ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొననున్నారు.

# ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో మోదీ ఒకరు

- మొదటి పేజీ తరువాయి

మన్ కీ బాత్ అనే రేడియో కార్యక్రమం తో రచయిత ముజీబ్ ముడిపెట్టారు. ప్రధాని మోదీని ట్విట్టర్ లో 8.95 కోట్ల మంది అనుసరిస్తున్నారు. ప్రధాని మోదీకి ఇంత మంది ఫాలోవర్లు, అభిమానులు ఉండడానికి మన్ కీ బాత్ రేడియో కార్యక్రమం తోడ్పడుతున్నట్టు ముజీబ్ విశ్లేషణగా ఉంది. "ప్రధాని మోదీకి అంత ప్రజాదరణ వెనుక ఆయన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాని కావడం వల్ల కాదు. ఎన్నో దేశాలను పర్యటించడం వల్ల కూడా కాదు. ప్రజలపై ఆయన చూపించే ప్రభావం, ఆయన చేపడుతున్న విధానాలు భారతీయులపై సహజంగానే ఆయన వారసత్వాన్ని నడిపిస్తాయి" అని న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది. ప్రధాని మోదీ ప్రతి నెలా ఒకసారి మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా రేడియోలో దేశ ప్రజలను ఉద్దేశించి హిందీలో మాట్లాడుతుంటారు. 30 నిమిషాల పాటు ఈ కార్యక్రమం ఉంటుంది. ఇప్పటికే ఇది 100 ఎపిసోడ్స్ ను పూర్తి చేసుకుంది. ప్రధాని ఈ కార్యక్రమం ద్వారా ఏఏ అంశాలను ప్రస్తావిస్తారనేది కూడా సదరు కథనంలో ముజీబ్ ప్రస్తావించారు.

# కాంగ్రెస్ హామీ ఇస్తే తప్ప మేం ఈ భేటీకి రాలేం

**హైదరాబాద్ పెన్ పవర్:**వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమే లక్ష్యంగా వ్యూహాలు రచించేందుకు విపక్ష కూటమి భేటీ కావడానికి ఒకరోజు ముందు కాంగ్రెస్ పార్టీకి... ఆమ్ ఆద్మీ పార్టీ గట్టి షాకిచ్చింది. కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కలిసి రాకపోతే రేపు పాట్నాలో జరగనున్న ప్రతిపక్షాల సమావేశానికి తాము గైర్హాజరవుతామని ఆమ్ ఆద్మీ పార్టీ అల్టిమేటం జారీ చేసింది. పాట్నా విపక్షాల సమావేశంలో కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోతే, ఆమ్ ఆద్మీ పార్టీ సమావేశం నుండి వాకౌట్ చేస్తుందని ఆ పార్టీ వర్గాలు చెప్పినట్లు ఏఎన్ఐ ట్వీట్ చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రం ఆర్డినెన్స్ బిల్లుపై చర్చ జరపాలని కోరుతూ పలు రాష్ట్రాల బీజేపీయేతర నేతలకు ఇప్పటికే లేఖ రాశారు. ఈ ఆర్డినెన్స్‌ను తీసుకురావడం ద్వారా కేంద్రం దేశ రాజధాని ఢిల్లీలో ప్రయోగాలు చేసిందని, ఇది విజయవంతమైతే, బీజేపీయేతర రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఆర్డినెన్స్‌లను తీసుకువచ్చి, ఉమ్మడి జాబితాలోని అంశాలకు సంబంధించిన రాష్ట్రాల అధికారాలను లాక్కుంటుందని కేజ్రీవాల్ జూన్ 20 నాటి లేఖలో పేర్కొన్నారు. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కోవడానికి బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీష్ కుమార్ శుక్రవారం పాట్నాలో భేటీ నిర్వహిస్తున్నారు. కేంద్రం మే 19న ఢిల్లీలో రాజ్యసభలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్ బిల్లును ఎలా తప్పించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరగాలని కేజ్రీవాల్ డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీలో గ్రూప్-ఎ అధికారుల బదిలీ, పోస్టింగ్ కోసం అథారిటీని రూపొందించడానికి కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చింది. ఈ నేపథ్యంలో, ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా వివిధ పార్టీల మద్దతును పొందేందుకు కేజ్రీవాల్ బీజేపీయేతర పార్టీల నాయకులను సంప్రదించారు. పార్లమెంటులో బిల్లును తీసుకువచ్చినప్పుడు ఓడించాలని కేజ్రీవాల్ చెబుతున్నారు.

# టైటానిక్ శిథిలాల పక్కనే... తప్పిపోయిన టైటాన్ జలాంతర్గామి గుర్తింపు!

తప్పిపోయిన టైటాన్ జలాంతర్గామి కోసం వెతుకుతున్న ప్రాంతంలో శిథిలాలను గుర్తించినట్లు యుఎస్ కోస్ట్ గార్డ్ తెలిపింది. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, వివరాలు వెల్లడించనున్నారు. టైటాన్ ను వెతికేందుకు పంపిన రిమోట్ ఆపరేటెడ్ వెహికిల్ కొన్ని టైటాన్ శకలాలను గుర్తించినట్లు యూఎస్ కోస్ట్ గార్డ్ ట్వీట్ చేసింది. రిమోట్ ఆపరేటెడ్ వెహికిల్ పంపిన సమాచారాన్ని నిపుణులు విశ్లేషిస్తున్నట్లు తెలిపింది. టైటానిక్ ఓడ శిథిలాల పక్కనే టైటాన్ శకలాలను గుర్తించినట్లుగా తెలుస్తోంది.

# బీజేపీ కీలక కార్యక్రమానికి ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దూరం

- మొదటి పేజీ తరువాయి

అందుకే పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లుగా ఉంటున్నారని చెబుతున్నారు.ఈటలకు ప్రచార కమిటీ చైర్మన్ పదవి అంటూ జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీరంతా ఈటలకు వ్యతిరేకంగా సమావేశమై అసలు పార్టీలో ఆ పదవి ఉండదని, జాతీయ నాయకత్వం రాష్ట్ర నేతలతో చర్చించాక ప్రకటిస్తుందని, అంతే తప్పితే లీక్ లు ఇవ్వవద్దని అంటున్నారు. అప్పటి నుండి ఈటల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

# ఆసియాలోనే అతి పెద్ద ఇళ్ల సముదాయాన్నిప్రారంభించిన కేసీఆర్

- మొదటి పేజీ తరువాయి

మంది ఆవాసం ఉండేలా ఒకేచోట ఏకంగా 15,660 ఇళ్లను ప్రభుత్వం నిర్మించింది. నిరుపేదల కోసం సకల సౌకర్యాలతో కొల్లూరులో ఈ ఆదర్శ టౌన్‌షిప్ కోసం రూ.1,489.29 కోట్లు ఖర్చు చేసింది. ఈ భారీ ప్రాజెక్టులో కార్పొరేట్ అపార్ట్‌మెంట్లకు తీసిపోకుండా సకల హంగులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు.

ఈ డబుల్ బెడ్ రూం ఇళ్ల గృహ సముదాయానికి కేసీఆర్ నగర్ అని పేరు పెట్టారు. గురువారం దీన్ని ప్రారంభించిన కేసీఆర్ ఆరుగురు లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. అంతకుముందు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# దాత్తగిరి ఆశ్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు.



**ఝరాసంగం మండల్ సంగారెడ్డి జిల్లా జూన్,22(శుభ తెలంగాణ)** జాహిరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం భార్ధిపూర్ లోని దాత్తగిరి ఆశ్రమంలో తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గురువారం ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమ పిఠాధిపతి 1008 వైరాగ్య శిఖమణి అవధూత గిరి మహారాజ్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానిచ్చారు ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతగిరి ఆశ్రమ అభివృతికి తన వంతు సాకారం అందిస్తానని చెప్పారు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ అమరవీరుల త్యాగం ఏమిచ్చినా తిరదు



**రాయికోడ్ మండల జూన్,22(శుభ తెలంగాణ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్దది ఉత్సవాలో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ అమరవీరులకు వారి త్యాగాలను స్మరించుకుంటూ ఉప సర్పంచ్ శాంతమ్మ , పంచాయతీ కార్యదర్శి కృష్ణ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషలు మౌనం పాటించి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను వృధా కాకుండా చూసుకోవాలని , ఏమిచ్చిన వారికి తక్కువే అని, ఏమిచ్చిన వాళ్ల రుణం తీర్చుకోలేము అని ఉప సర్పంచ్ అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, గ్రామ పెద్దలు, సంగయ్య స్వామి, దత్తు, రాజు, లక్ష్మయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భీమవరం మున్సిపల్ కమిషనర్ అక్రమాస్తులు రూ.10 కోట్లు



**జూన్,22(శుభ తెలంగాణ)** భీమవరం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు ఆయన ఇళ్లు, బంధువుల ఇళ్లలో సోదాలు చేశారు. దాదాపు రూ. 10 కోట్ల అక్రమాస్తులను గుర్తించారు. ఉంద్రాజవరంలో 3.3 ఎకరాల భూమి, భీమవరంలో జీప్లస్ 1 భవనం, తణుకులో జీప్లస్ 1 భవనం, ఇంట్లో రూ. 20 లక్షల నగదు, అర కేజీ బంగారం, 2 కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




**జూన్,22(శుభ తెలంగాణ)**మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పూర్ణానంద స్వామీజీపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎన్నార్టీ సెంటర్లో నిరసన తెలిపిన చిలకలూరిపేట వి నియోజకవర్గ అఖిలపక్ష మహిళా నేతలు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తరపున మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా పాల్గొనడం జరిగింది.

# ఏపీకి జగన్ అవసరం లేదని ప్రజానీకం ముక్తకంఠంతో చెబుతోంది: మాజీమంత్రి ప్రత్తిపాటి

## జగనే మా దరిద్రమని రాష్ట్ర ప్రజలంతా నినదిస్తున్నారు: ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట జూన్,22(శుభ తెలంగాణ)** ఏపీకి జగన్ అవసరం లేదని ప్రజానీకం మొత్తం ముక్తకంఠంతో చెబుతోందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. జగనే మా దరిద్రం అని రాష్ట్ర ప్రజలంతా నినదిస్తుంటే జగన్ వ్యాఖ్యలు మాత్రం విడ్డూరంగా ఉన్నాయని ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. ఏపీని అన్ని విధాలా సర్వనాశనం చేసిన జగన్ ఎందుకు కావాలో వైకాపా చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. గురువారం చిలకలూరిపేటలోని తన నివాసంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. తల్లి, సొంత చెల్లి షర్మిల, బావ అనిల్, బాబాయ్ కుమార్తె సునీతలే జగన్‌ను వద్దంటుంటే రాష్ట్ర ప్రజలు జగనే కావాలని ఎందుకంటారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. . జగనన్నే మా భవిష్యత్తు, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాలను కూడా ప్రజలు పట్టించుకోలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సిగ్గులేకుండా ఏపీకి జగనే ఎందుకు కావాలంటూ అక్టోబరు నుంచి ప్రజల్లోకి వస్తామని చెబుతున్నారని దుయ్యబట్టారు. ఏపీకి జగన్ అవసరం ఏమాత్రం లేదని... ఆస్తులు కాపాడుకోవడానికి, కేసుల నుంచి తప్పించుకోవడానికి జగన్‌కే సీఎం పదవి కావాలని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. వైకాపా నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 40 ఏళ్లు వెనక్కి నెట్టినందుకా? నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడినందుకా? ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టి ఒక్కో కుటుంబంపై రూ.2.50 భారం మోపినందుకా? మరో 10 లక్షల కోట్ల అప్పు తేవడానికి ఏపీకి జగన్ కావాలా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసినందుకు జగన్ కావాలా? మద్యపాన నిషేధం, సీపీఎస్‌పై మోసం చేసిందుకా? కరెంట్ ఛార్జీలు ఇంకా పదింతలు పెంచడానికా? రాజధాని లేని రాష్ట్రంగా మిలిగిపోవడానికా? మహిళల ప్రాణాలకు రక్షణ లేని పరిపాలన అందిస్తున్నందుకు జగనే కావాలా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఏపీ అనేక సమస్యలతో మునిగి తేలుతోంది. .దీని నుంచి బయటపడాలంటే వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపాలని ప్రజలంతా చర్చించుకుంటున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

# తెదేపా మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీతో వైకాపా బెంబేలు: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు....!

## కారంచేడులో చైతన్యరథ యాత్రలో పాల్గొన్న: మాజీ మంత్రి ప్రత్తిపాటి...

**జూన్,22(శుభ తెలంగాణ)**తెదేపా మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీతో వైకాపా నేతలు బెంబేలెత్తుతున్నారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. తెదేపా ఆధ్వర్యంలో చేపట్టిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్ర' గురువారం చీరాల నుంచి పర్చూరు నియోజకవర్గంలోని కారంచేడుకు చేరుకుంది. చైతన్యరథ యాత్రలో భాగంగా కారంచేడులో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు నివాళులర్పించారు. అనంతరం కారంచేడు నుంచి పర్చూరు వరకు జరిగిన యాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. పర్చూరులో తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన యార్లగడ్డ శరత్‌చంద్ర క్రీడా స్టేడియం వద్ద సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా హయాంలో దాదాపు 95 శాతం స్టేడియం పనులు పూర్తయినా మిగిలిన 5 శాతం పనులను పూర్తిచేయకుండా స్టేడియాన్ని నిరుపయోగంగా మార్చారని తెదేపా బృందం పేర్కొంది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ అని ఎక్కడికెళ్లినా ప్రజల అంటున్నారని తెలిపారు. కుటుంబానికి మహిళలే రథసారథులని... మహాశక్తి పథకం ద్వారా వారికి ఆర్థిక చేయూత అందిస్తామని పేర్కొన్నారు. జగనే మా దరిద్రం అని రాష్ట్ర ప్రజలంతా నినదిస్తుంటే జగన్ వ్యాఖ్యలు మాత్రం విడ్డూరంగా ఉన్నాయని ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. ఏపీని అన్ని విధాలా సర్వనాశనం చేసిన జగన్ ఎందుకు కావాలో వైకాపా చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

# స్కూల్స్ గేమ్స్ కరాటే పోటీ లో అండర్ 16 విభాగము లో పాల్గొని గోల్డ్ మెడల్ గెలుపొందిన కురునెల్లి సలోమి...

## సెంట్ తెరిసా స్కూల్ చెందిన కురునెల్లి సలోమి....

**కాప్రా,జూన్ 22,(శుభ తెలంగాణ)**స్కూల్స్ గేమ్స్ కరాటే పోటీలకు సెంట్ తెరిసా స్కూల్ నుండి అండర్ 16 విభాగము లో పాల్గొని గోల్డ్ మెడల్ గెలుపొందిన కురునెల్లి సలోమి.%జ×ూజజు డ% తెలంగాణ రీజినల్స్ స్పోర్ట్స్ గేమ్స్ కరాటే చాంపియన్ షిప్, కోటి, సెంట్ జార్జ్ స్కూల్ లో జరిగింది. ఈ కరాటే పోటీల్లో గెలుపొందిన సలోమిని కి %జ×ూజజు% మాస్టర్ విజెయ్,మాస్టర్ షరీఫ్,సీనియర్ మాస్టార్ రవీంద్రా,సెంట్ థెరిస్సా ప్రిన్స్ ఫాల్ రోస్మన్ మాత్యు,పిటి మాష్టర్ సయాన్,కరాటే మాష్టర్ కంటే సత్య శంకర్ అభినందనలు తెలియజేశారు.





# ప్రజల్లో భారతీయ జనతా పార్టీ పట్ల అపూర్వ స్పందన..

**రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవ్వాలనే కసితో ప్రజలున్నారు.**

**ఎంపీ ధర్మపురి అర్వింద్ చొరవతో కేంద్రం నుంచి జిల్లాకు అనేక నిధులు.**

**బీజేపీ రాష్ట్ర నాయకులు బుస్సాపూర్ శంకర్..**

**నిజామాబాద్, జూన్,22(శుభ తెలంగాణ)** నిజామాబాద్ జిల్లా ప్రజల్లో మోడీ పట్ల అపార అభిమానం,భారతీయ జనతా పార్టీ పట్ల ఆదరణ చుస్తుంటే లక్షానికి మించి ప్రజలను చేరుకోగలుగు తామన్న విశ్వాసం కలుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు బుస్సాపూర్ శంకర్ తెలిపారు.
"ఇంటింటికీ బిజెపి"కార్యక్రమం లో భాగంగా బూత్ స్థాయి కార్యకర్త నుంచి జాతీయ నాయకుల వరకు బిజెపి శ్రేణులంతా తమ పోలింగ్ బూత్ లోని కుటుంబాల వద్దకు వెళ్లి నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలన విజయాలను వివరిస్తూ,కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ నగరంలోని 25వ డివిజన్లో బీజేపీ ఐటీ వింగ్ పార్లమెంటు కన్వీనర్ ఈగ ఆశిష్ ఆధ్వర్యంలో డివిజన్ లోని కుటుంబాలను కలిసి, మోదీ సుపరిపాలన, సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు బుస్సాపూర్ శంకర్ మాట్లాడుతూ
ప్రజల నుంచి వస్తున్న అద్భుత స్పందన ,బీజేపీ నేతల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నదన్నారు.మోదీ కి మద్దతు తెలపడానికి ప్రతి ఒక్కరు 909090 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ చొరవతో నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి అనేక కేంద్రం నుంచి అనేక నిధులు వస్తున్నాయి అని,కేంద్ర ప్రభుత్వనికి సంబంధించిన అభివృద్ధి పనులన్నీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేయిస్తున్నారన్నారు.ప్రజలందరూ బీజేపీకి అండగా ఉండి మోడీ పాలనకు మద్దతుగా ఉండాలని,ఎంపీ ధర్మపురి అర్వింద్ నాయకత్వాన్ని బాలపర్చలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హరీష్ రెడ్డి, కార్తిక్ ,నిఖిట్ ,ప్రసన్న,రఘు,కిరణ్,శ్రీధర్,శ్రీకాంత్,రాజేష్,కుషాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ బీ కె తనిఖీ




**జూన్,22(శుభ తెలంగాణ)** కందుకూరు మండలంలోని రైతు భరోసా కేంద్రాలను ఓగూరు , పలుకూరు కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకురాలు పి. అనసూయ రైతు భరోసా కేంద్రాలను సందర్శించి , గ్రామ వ్యవసాయ సిబ్బందికి వివిధ సలహాలు సూచనలు తెలియజేసి, ఆఫీస్ కి కరెక్ట్ టైం కు రావాలని, అన్ని స్కీమ్స్ రైతులందరికీ తెలియజేయాలని, పచ్చి రొట్టె విత్తనాలు సరైన సమయంలో అందజేయాలని, మట్టి పరీక్షలకు రైతుల నుండి మట్టి నమూనాలను సేకరించాలని,రైతులందరికీ పీఎం కిసాన్ ఈ కె వై సి చేపించాలని, రైతు భరోసా స్కీమ్ క్రింద అర్హులైన రైతు లబ్ధిదారులు పి ఎం కిసాన్ 14 వ విడత డబ్బులు పొందడానికి తప్పనిసరిగా చేయించుకోవాలనీ,ఈ కె వై సీ చేయించుకోవడానికి గడువు ఈ నెలాఖరు 30 లోపల ముగియనుంది.కావున అర్హులైన రైతులందరూ వారి సమీప రైతు భరోసా కేంద్రములో సంప్రదించి ఈ కె వై సీ చేయించుకొని వలసినదిగా కోరడమైనది.లేనిచో పి ఎం కిసాన్ 14 వ విడత డబ్బులు వారి ఖాతాలలో జమ కావు అని తెలియజేశారు, వారి వెంట కందుకూరు మండల వ్యవసాయధికారి వి. రాము ఉన్నారు.

# విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



**జూన్,22(శుభ తెలంగాణ)** ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన యక్కంటి వెంకట మణిందర్ రెడ్డి ఆల్ ఇండియా జె ఈ ఈ అడ్వాన్స్ లో పదో రాంక్ సాధించారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి స్వయంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులలో మంచిగా రాణించాలని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఒణీల ఫంక్షన్ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన: మాజీ మంత్రి ప్రత్తిపాటి



**జూన్,22(శుభ తెలంగాణ):**చిలకలూరిపేట పట్టణం,28వ వార్డు న%శీ%దు తలమాల గాంధీ కుమార్తె సృజన ఓణిల ఫంక్షన్ సందర్భంగా అక్కడికి విచ్చేసి ఆ చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు, ఈ కార్యక్రమంలో 43వ యూనిట్ ఇంచార్జ్ మద్దుమాల రవి, వార్డు ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా, బూత్ కన్వీనర్ నందం చంద్ర, తలమాల బుజ్జి, తలమాల నాగరాజు, చిత్రిక బాబు, తలమాల విజయ్, తలమాల సురేష్, షేక్ మస్తాన్ వలి, పాల్గొన్నారు.

